neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 02 శనివారం, మే 2026 సంపుటి : 15 సంచిక :358 పేజీలు 12 వెల : 5/-

## ఉపాధి కూలీలతో కలసి పనిచేసిన సీతక్క

ములుగు,మే1(నీలగిరి వార్త

మేడే సందర్భంగా కార్మిక సోదరు లందరికీ మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా వెంకటా పూర్ మండలం కేశవపూర్‌లో ఉపాధి హామీ పనుల్లో పలుగు పట్టి కార్మికులతో కలిసి మంత్రి సీతక్క పనులు చేశారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బ ందులు కలగకుండా చూడాలని అధికా రులను ఆదేశించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని ఉదయం 10 గంటల వరకు పనులు ముగించుకొని ఇళ్లకు తిరిగి వెళ్లాలని కూలీలకు మంత్రి సీతక్క సూచించారు.

# వరంగల్ డిసిసి అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ జన్మదిన సందర్భంగా.

## కాంగ్రెస్ ముఖ్య నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త







వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క ఆశీస్సులు తీసుకోవడం జరిగినది నాకు జన్మదిన పురస్కరించుకొని దీవెనలు అందజేసిన రేవంత్ రెడ్డి కి మహేష్ కుమార్ గౌడ్ కి వేం నరేందర్ రెడ్డి కి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన దొంతి మాధవ రెడ్డి కి రేవూరి ప్రకాష్ రెడ్డి కి కె ఆర్ నాగరాజు కి యశస్విని రెడ్డి కి బసవరాజు సారయ్య ఎంపీ కడియం కావ్య కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలిపారు.

## వడ్డేపల్లి ట్యాంక్ బండ్ పై అభివృద్ధి పనులను ప్రారంభించిన.

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ / ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీ డబ్ల్యూ ఎస్ సి సి ఎల్)ఆధ్వర్యం లో బల్దియా పరిధి 61 వ డివిజన్ వడ్డేపల్లి బండ్ పై స్మార్ట్ సిటీ నిధులు రూ.34.05 కోట్ల అంచనా వ్యయం తో వడ్డేపల్లి ట్యాంక్ బండ్ పై చేపట్టనున్న అభివృద్ధి పనులతో పాటు స్టాంప్ డ్యూటీ నిధులు రూ.13 కోట్ల వ్యయం తో చేపట్టనున్న మ్యూజికల్ లైటింగ్ ఫౌంటెన్ అభివృద్ధి పనులతో పాటు బల్దియా సాధారణ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న ఈట్ స్ట్రీట్ అభివృద్ధి పనులకు స్థానిక వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్/ బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి....

ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ సి హెచ్ ఓ రమేష్ ఈ ఈ రవి కుమార్ డి ఈ లు రాజ్ కుమార్ సారంగం స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రమజీవుల సంక్షేమమే సమాజ సమృద్ధికి మార్గం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు 129 – సూరారం డివిజన్ నెహ్రూ నగర్ లో శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో కమిటీ చైర్మన్ మరియు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కార్మిక యూనియన్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కార్మిక సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన లెటర్ హెడ్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... శ్రమజీవుల సంక్షేమమే సమాజ సమృద్ధికి మార్గమని, అందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.

కార్మిక దినోత్సవ సందర్భంగా పుప్పాల భాస్కర్ గారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సలహాదారులు ఒ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, అధ్యక్షులు బి. కిరణ్ సాగర్, ఉపాధ్యక్షులు విటల్ యాదవ్, నాగరాజు, ప్రధాన కార్యదర్శి బాపూజీ, రాజు సాగర్, కోశాధికారి దుర్గయ్య, సయ్యద్ అక్బర్, ఈ.సహదేవ్, నాయకులు సిద్దిక్, ఫిరోజ్, అఖిల్, నవీన్, దశరథ్, ప్రశాంత్, ముకుందం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ కృషితో

## గేటు వనంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాము

### గ్రామ సర్పంచ్ బండారి అనిత ఆంజనేయులు

### ఉప సర్పంచ్ ఎన్కతల బాల్ రాజు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట





నవాబుపేట్ మండల పరిధిలోని గేటు వనంపల్లి గ్రామాన్ని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భరత్ కృషితో గ్రామంలో పలు నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి ప్రచా విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ బండారి అనిత ఆంజనేయులు పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలో 10 లక్షల నిధులతో ద్వాక్రా మహిళ భవనాన్ని నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా గ్రామంలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు 23 రావడంతో అందులో ఐదు ఇండ్లు పూర్తి అయ్యాయని మిగతా ఇండ్లు కూడా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు ప్రతి వార్డుకు ఎల్ఈడి లైట్లు బిగించడం జరిగిందని గ్రామంలో త్రాగునీటి బోర్లు రిపేర్ చేయించి కొత్తగా మోటార్లు బిగించడం జరిగిందని పేర్కొన్నారు గ్రామంలోని వార్డువారిలో మోరీలను శానిటైజర్ వేయించడం జరుగుతుందని తెలిపారు నెలకు ఒకసారి వాటర్ ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయడం జరుగుతుంది ప్రతిరోజు గ్రామంలో చెత్త ట్రాక్టరు తిరగడంతో గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు అదేవిధంగా త్వరలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సిసి రోడ్లను కూడా త్వరలో వేయడం జరుగుతుందని అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్ కృషి తో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు. బేకరీ ప్రియాంక, మాదిగ సుశీల, మాదిగ మానేయ, ఈ లక్ష్మి, మోముల రాజు, బేగారి సంతోష్ కుమార్, మాదిగ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు

## రామేశ్వరంలో ఆధ్యాత్మిక వెల్లువ: ఘనంగా పౌర్ణమి అన్నప్రసాద వితరణ

### ఏళ్ల తరబడి నిరంతరాయంగా సాగుతున్న సేవా యజ్ఞం

### భారీగా తరలివచ్చిన భక్తులు.. విజయవంతం చేసిన ఆర్యవైశ్య ప్రముఖులు

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

రామేశ్వరం, షాద్‌నగర్: పుణ్యక్షేత్రం రామేశ్వరంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో, అత్యంత ఘనంగా జరిగింది. ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా భక్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా సాగుతున్న ఈ బృహత్తర కార్యక్రమం, ఈ నెలలోనూ వందలాది మంది భక్తుల సమక్షంలో దిగ్విజయంగా పూర్తయింది.?విరామం లేని సేవ -- గందే సురేష్ ఆధ్వర్యంలో:రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ నేతృత్వంలో ఈ అన్నదాన కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. ఆధ్యాత్మిక సేవతో పాటు మానవ సేవను జోడించి ఆయన చేస్తున్న ఈ కృషిని స్థానిక ప్రజలు మరియు భక్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.?పాల్గొన్న ప్రముఖులు:ఈ సేవా కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. పాల్గొన్న వారిలో:?ఎల్కుర్తి నారాయణ (ఫరూఖ్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు)?నీల రవీందర్ (రంగారెడ్డి జిల్లా యువజన సంఘం కోశాధికారి మరియు సామాజిక కార్యకర్త)?అనుమారి మురళీధర్ (ఫరూఖ్‌నగర్ మండల మాజీ అధ్యక్షులు)?జవాడ యశ్వంత్ రాజ్ (ఫరూఖ్‌నగర్ మండల కోశాధికారి)?మలిపెద్ది వీరేష్, పోల బాలరాజ్, కాకునూరి సంగమేష్, గుడిపల్లి రవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?పోటెత్తిన భక్తజనం:పౌర్ణమి కావడంతో రామేశ్వరానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం కేవలం అన్నదానంగానే కాకుండా, రామేశ్వరంలో ఒక గొప్ప సంప్రదాయంగా మారిందని, భక్తుల సహకారంతో దీనిని ఇలాగే కొనసాగిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు.



## కార్మికుల హక్కుల్ని కాలారస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని

### బిబి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు

### టైగర్. కృష్ణయ్య

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడే ను పురస్కరించుకొని బి బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్. కృష్ణయ్య వికారాబాద్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ( జి జి హెచ్ ) ముందు కార్మికులతో కలిసి మేడేలి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న 39 కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు కార్మిక కోడ్లు గా మారుస్తూ యాజమాన్యాలకు అనుకూలమైన చట్టాలను రూపొందించడం జరిగిందని, దీని మూలంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న. కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుగుణంగా మార్చడం ఎంతవరకు సమంజసమని, కృష్ణయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటిని అప్పనంగా , ఆదాని, అంబానీ లకు కారు చౌకగా కట్టబెడుతూ ... లక్షల కోట్ల రూపాయలను తన అనుయాయులకు లాభలు చేకూరుస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటలకు బదులు ,10 గంటల పని కాలాన్ని కూడా పెంచుతుందని ఇది కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనాలు 28 వేల రూపాయలు పెంచాలని, కార్మిక వర్గానికి ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్, లాంటి పథకాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం, తమ హక్కుల కోసం పోరాడితే, కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు, వారి హక్కులను కాలరాస్తూ, లాఠీచార్జీలు చేస్తూ, బలవంతపు అరెస్టులు చేస్తూ, కార్మికులను వేధింపులకు, గురి చేస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం, కార్మికులకు రక్షణగా, అండగా, బి ఆర్ టి యు ఉంటుందని కార్మికులకు తెలియజేశారు. కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం, ఐక్యంగా ఉండి, పోరాటాలకు, సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్( బి ఆర్ టి యు ) నాయకులు మధుకర్ , జె .సురేష్ ,లక్ష్మయ్య ,వినయ్ , పి .సురేష్, కృష్ణ ,విజయ్, గాలెమ్మ లక్ష్మి, లలిత పద్మమ్మ ,ప్రమీల స్వరూప, సుగుణమ్మ ,లక్ష్మి, కళావతి, మమత, బి. జ్యోతి, భూదేవి, నిర్మల, వినోద్ కుమార్, రమేష్ ,యాదయ్య, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా వాడ వాడన ఘనంగా మేడే వేడుకలు.

## మేడే ఒక చారిత్రాత్మక దినం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

మేడే ఒక చారిత్రాత్మక దినం మని కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి ప్రపంచవ్యాప్తంగా కార్మిక లోకానికి కొత్త వెలుగులు అందించిన రోజు అని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండల వ్యాప్తంగా వాడ వాడన మేడే ఉత్సవాలను కార్మిక వర్గాలు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలో ఆటో యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో జెండా ఎగరేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.ప్రజల శ్రమను రోజుల తరబడి దోసుకుంటున్న సమయంలో మేము మనుషులమే ఈ చాకిరీ మేము చేయలేము అంటూ పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా వదిలి కార్మికులోకం కోసం విజయం సాధించిన గొప్ప దినమే మేడే అని అన్నారు.కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక సోదరులందరూ ఐక్యంగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు.కార్మికులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని వారికోసం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ కార్మిక యూనియన్ ల అధ్యక్షులు మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్,,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు గుండు మహేందర్ ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్, నాయకులు షేక్ జలీల్, ఆటో యూనియన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంటేపంగు సైదులు, కార్మికులు చిలక శ్రీను,మామిడి రాము,దాసరి నాగేశ్వరరావు,సీమ సుధాకర్,గంటేపంగు రమేష్,



# రేణు కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ.

ఈరోజు నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో రేణు కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం రేణు కేర్ వ్యవస్థాపకులు మిరియాల శ్రీను మంగమ్మ లు మాట్లాడుతూ మే డే సందర్భంగా కార్మికులకు కర్షకులకు గ్రామ ప్రజలకు వేసవి ఎండ దృష్టిలో ఉంచుకొని ఉచితంగా 50 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు.
గ్రామ ప్రజలు పెద్దల ఆశీర్వాదంతో ముమ్మందు ఇలాంటి మంచి కార్యక్రమాలను ఎన్నో చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ¬రాూ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు, గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరావు, వార్డ్ మెంబర్లు మిరియాల శీను, వెంకటేశ్వర్లు, లక్ష్మీ వీరయ్య, మాజీ సర్పంచ్ పద్మ ప్రభాకర్ రెడ్డి, ఆశా వర్కర్లు, కాంపాటి ఉపేందర్, అది మల్ల ఉపేందర్, కార్మికులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటాను

**నీలగిరి వార్త, సూర్యాపేట:**



ప్రజలు తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. దామన్న కుమారుడిగా సూర్యాపేట నియోజకవర్గం ప్రజలు ప్రతి గ్రామంలో తనకు ఘన స్వాగతం పలుకుతున్నారని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మే డే సందర్భంగా సూర్యాపేట పట్టణంలో పలు ప్రాంతాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేడే సందర్భంగా పలు ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు, ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఎలక్ట్రిసిటీ మెడికల్ అసోసియేషన్ ఆర్టిసి కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ పలు సంఘాలు తనను గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారని, వారు తనపై వుంచిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్మికలకు అండగా వుంటుంది

## ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట**

కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని కార్మికుల సమస్యలపై నిరంతరము కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్ టియుసి ఆద్వర్యంలో పోరాటం చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. మే డే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ లో గల విద్యుత్ కార్యాలయం వద్ద ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో పాల్గొని వారు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మాణం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అనుబంధ సంఘాలకు ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని, అలాగే ఐఎన్ టియుసికి కూడా కార్యాలయము ఏర్పాటు చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఎలిమినేటి అభినయ్, నాయకులు చింతమల్ల రమేష్,అబ్దుల్ రహీం, వీరన్న నాయక్, బైరు వెంకన్న, పోలగాని బాలు గౌడ్, గుణగంటి సతీష్, బండారు వెంకన్న, అన్నమయ్య రాము,నరేందర్ నాయుడు, కోడి శివ, పంతంగి దశరథ,చొక్కయ్య, కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, రాపర్తి శ్రీను, చిలుముల సునీల్ రెడ్డి, టిఎస్ ఇ సంఘం నాయకులు దశరథ రెడ్డి, బూర్గుల వెంకన్న, వీర మల్లు, రాము తదితరులు పాల్గొన్నారు.





### వాటర్ సప్లై కార్యాలయం లో మే డే వేడుకలు

మున్సిపల్ వాటర్ సప్లై కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో ఎఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఐఎన్ టి యు సి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సప్లై యూనియన్ గౌరవ అధ్యక్షులు కక్కిరేణి శ్రీనివాస్, అద్యక్షులు సయ్యద్ సమి, కార్యదర్శి గుండా నాగరాజు, కోశాధికారి పటాని శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేవరకొండలో జగన్ డ్యాన్స్ స్టూడియో వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థులు చదువుతో పాటు లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని దేవరకొండ, సీ ఐ వెంకటరెడ్డి సర్, పేర్కొన్నారు. స్థానిక జగన్ డ్యాన్స్ స్టూడియోలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్టూడియోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవుల్లో పిల్లలు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా తమలోని ప్రతిభకు పదును పెట్టుకోవాలని సూచించారు. డ్యాన్స్, వంటి అంశాలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. స్టూడియోలో వెస్ట్రన్, ఫోక్, జుంబా, దండియా వంటి విభాగాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు.పాల్గొన్న అతిథులు:ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింహులు, ఆర్.కె. సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ, జర్నలిస్ట్ ముషీని అంజి, కరాటే మాస్టర్ శ్రీను, కౌన్సిలర్ సాయి, డ్యాన్స్ మాస్టర్ క్రాంతి, గుండాల వెంకటేష్ తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్టూడియో నిర్వాహకులు మాస్టర్ జగన్ అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు.



# దేవరకొండ ఏరియా హాస్పిటల్ లో ఉయ్యాల

## క్రెడిల్ రిసెప్షన్ సెంటర్ ఆర్టీసీ బస్ స్టాండ్ లో అడాప్షన్ హెల్ప్ డెస్క్

**దేవరకొండ నీలగిరి వార్త**

కన్న బిడ్డలను చెత్త కుప్పలో వేసి మానవత్వానికి మంట తీసుకురావద్దని ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్టీసీ బస్టాండ్లలో ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన ఉయ్యాల అడాప్షన్ సెంటర్స్ లో ఉంచాలని దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు.నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం దేవరకొండ పట్టణంలో గల ప్రసూతి వైద్యశాల ఏరియా హాస్పిటల్ ఆర్టీసీ బస్ స్టాండ్ లో అడాప్షన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. కార్యక్రమం లో దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి , సిడిపిఓ చంద్రకళ, మాట్లాడుతూ తల్లిదండ్రులకు భారంగా పెంచ లేని స్థితి అనిపించిన శిశువులను అనారోగ్యం కారణంగా జన్మించిన శిశువులను అలాగే శిశువులకు జన్మనిచ్చి సమాజానికి భయపడి జన్మనిచ్చిన శిశువులను ఎక్కడో చెత్తకుప్పలోను కాలువల్లోనూ పడేస్తూ ఎన్నో శిశు మరణాలకు కారణాలు అవుతున్న సమయం లో అటువంటి అనర్థాలు జరగకుండా అనడమే ఈ ఉయ్యాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అటువంటి శిశువులను ఈ యొక్క ఉయ్యాలలో వేయడం వలన ఆ యొక్క శిశువులను జిల్లా పరిధిలో గల శిశుగృహకు పంపించి ఆ యొక్క శిశువు ఆలనా పాలనను చూసుకోవడం జరుగుతుందని అలాగే ఎవరికైనా పిల్లలు దత్తత కావాలి అనుకుంటే అట్టి తల్లిదండ్రులకు లీగల్ గా చట్టపరమైన దత్తత ఇవ్వడం జరుగుతుంది కావున ఈ యొక్క విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా అందరూ కృషిచేయాలని




వివరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ రవి ప్రకాష్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో మేడే సంబరాలు

## యూనియన్ జెండాను ఎగరవేసిన ఐసీఈయు అధ్యక్షుడు జోగు ఆంజనేయులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో మేడే సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్ఐసి కార్యాలయంలో శుక్రవారం యూనియన్ జండాను ఐసీఈయు అధ్యక్షుడు జోగు ఆంజనేయులు ఎగరవేయగా మే డే సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినాల కోసం కార్మికులు చేసిన నిరసనలో పోలీసులు కాల్పులు జరపగా వందలాది కార్మికులు మృతి చెందారని ఆ సంఘటనకు చిహ్నంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం గా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, నరసింహ, ఫహీమ్, రాము, సతీష్, గణేష్, సాయి సిఐటియు జిల్లా కార్యదర్శి నల్ల వెంకటయ్య ,సిఐటియు నాయకుడు ఎం. పర్వత రెడ్డి , ఓ, యాదగిరి, బిజిలి లింగయ్య,తదితరులు పాల్గొని కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మద్దిరాలలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలు

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులకు 140 వ మేడే శుభాకాంక్షలు మల్యాల నరసయ్య

**మద్దిరాల నీలగిరి వార్త మే 2**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ( బి ఆర్ టి యు) ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు మల్యాల నరసయ్య కార్మికుల జెండాను ఆవిష్కరించి మండల కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ప్రతి సంవత్సరం మే1న కార్మికుల పోరాటాలను హక్కులను స్మరించుకుంటూ జరుపుకునే దినోత్సవము1886 లోషికాగోలో కార్మికులు రోజుకు 8 గంటల పని విధానం కోసం జరిపిన ఉద్యమం త్యాగాల జ్ఞాపకం ఇది పుట్టినది దోపిడిని నిరసిస్తూ కార్మికుల ఐక్యతను చాటే అత్యంత ముఖ్యమైన రోజు అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు భాష బోయిన సోమయ్య ( బిఎస్) ముదిరాజ్ గాడుదుల కలింగం సూర అప్ప రాములు గుజ్జ భాస్కర్ కోనేటి రవి రాంపాక ఉప్పలయ్య రాంపాక వెంకన్న మాతంగి ఉప్పలయ్య రాంపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో విద్యుత్ నిలిపివేత

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండమల్లేపల్లి సబ్ స్టేషన్ లో మరమతుల కారణంగా శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనున్నదని దేవరకొండ ఏఈ రాజేష్ తెలిపారు. చింతపల్లి, పీఏపల్లి, మండలాలలో స్వల్ప అంతరాయం ఉంటుందని డి ఈ బాల్య నాయక్ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు రైతులు వ్యాపారులు ప్రజలు సహకరించాలని కోరారు.



# ఘనంగా మే డే వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సెంట్రింగ్ యూనియన్ ఆద్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, అద్యక్షులు ఎస్ కె మహమ్మద్ రఫి, ఉపాద్యక్షులు నక్కల శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి నర్సింగోజు రాంబాబు, కోశాదికారి ఎస్ కె సిద్దావలి, జాయింట్ సెక్రటరీ బండారు సైదులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, వల్దాసు శ్రీను, రాపర్తి శ్రీనివాస్, బంటు చొక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం ఎక్స్ రోడ్ లో మేడే వేడుకలు**

సూర్యాపేట పట్టణం లోని ఖమ్మం ఎక్స్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సాజిద్ ఖాన్, బొప్పన శ్రీకాంత్ ఆద్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఐఎన్ టియుసి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు చిలుముల సునీల్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, కక్కిరేణి శ్రీనివాస్, బైరు వెంకన్న, సాజిద్ నీడ్స్, బంటు చొక్కయ్య, పడిదల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





# చి,కా,గోఅమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి:

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్వారి వెంకటేశ్వర్లు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే1:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి చి,కా,గో అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్వారు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు..ప్రపంచ కార్మిక దినోత్సవం 140 వ మే డే ఉత్సవాలను గట్టుపల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని పార్టీ జెండాను ఎగరవేసి ఆయన మాట్లాడారు.కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులు తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొడుతుందని అన్నారు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ?1886 లో చికాగో నగరంలో జరిగిన పని గంటల పోరాటంలో వేలాదిమందిని రక్తం తర్పణంతో ఎనిమిది గంటల పని దినం సాధించుకోవడం జరిగిందని, పని గంటల పోరాటంలోనే ఎర్ర జెండా పుట్టిందని అట్టి ఎర్రజెండాని కార్మిక వర్గం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిపిఐ ఆధ్వర్యంలో డిండి ఎత్తిపోతల సాధన కోసం గట్టుప్పల మండల లో వస్తున్న ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, రైతు సంఘం జిల్లా కోశాధికారి కంపే దుర్గయ్య, మండల కార్యవర్గ సభ్యులు రాపోలు సత్తయ్య, యాదయ్య,లక్ష్మయ్య, కందాల ముత్యం, దేందే నరసింహ,గట్టుప్పల పట్టణ కార్యదర్శి కారింగ్ శ్రీను, రాములు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెంటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# చండూరులో మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి మే 1:**

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా చండూరులో కార్మికులు జరుపుకున్న మేడే వేడుకల్లో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని కార్మికుల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో నాటినుండి నేటి వరకు కార్మికులు పడుతున్న శ్రమ మరువలేనిదని వారి సేవలను కొనియాడారు. హక్కుల సాధన కోసం దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ కార్మిక సంఘం అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిఎంఆర్ సంస్థడ తహసిల్దార్, పెట్టినఇందిర అనాధ వృద్ధాశ్రమంపై కేసు,ను కొట్టివేత

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంపై పెట్టిన కేసును కోర్టు ద్వారా కొట్టేసినట్టు తెలిపిన ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 01**

మునగాల:మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయితీ శివారులో జాతీయరహాదారి ప్రక్కన ఉన్న ఇందిర అనాధ వృద్ధాశ్రమంపై పదేళ్ల క్రితం జీఎమ్మార్ సంస్థతో పాటు తహసిల్దార్ తదితరులు పెట్టిన అక్రమ కేసును గురువారం కోదాడ సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జకియా సుల్తానా కొట్టి వేసినట్లు ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ తెలిపారు. శుక్రవారం ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధజంచిన వివరాలను వెల్లడించారు. 2000వ సంవత్సరంలో తాను నాయొక్క సొంతభూమి యైన 371సర్వే నెంబర్ లో ఆశ్రమ నిర్మాణం చేపట్టి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కాగ నాటి జాతీయరహాదారి అధికారులు, జీఎమ్మార్ సంస్థ అధికారులు, స్థానిక తహసిల్దార్ కుమ్మక్కై తనపై తప్పుడు కేసు బనాయించారని ఆరోపించారు. ఇందిర అనాధ వృద్ధాశ్రమాన్ని రిజిస్టర్ ఆఫ్ సొసైటీలో రిజిస్ట్రేషన్ చేయించి నాటి నుంచి నేటి వరకు సుమారు 60మంది వృద్ధులు, అనాథలు, మానసిక వికలాంగులకు ఆశ్రయిం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆశ్రమం నిర్వాహణకు పలువురు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరిస్తున్నట్లు విజయమ్మ వివరించారు. పదేళ్లుగా కోర్టులో కొనసాగుతున్న ఇట్టి కేసును గురువారం కోదాడ కోర్టులో కొట్టివేసి అనాధ వృద్ధాశ్రమానికి క్లీన్చిట్ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కేసులో ఆశ్రమం తరపున ప్రముఖ న్యాయవాది చింతకుంట్ల రామిరెడ్డి వాదించగా ప్రతివాదుల తరపున ఏపిఓ కళ్యాణి వాధించినట్లు తెలిపారు. కేసు కొట్టివేయడంతో శుక్రవారం ఆశ్రమంలో సంబరాలు జరుపుకున్నారు.



# శ్రీ మఠంలో శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామి జి 14 వ వేదందంత సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం.

**మంత్రాలయం, ఏప్రిల్ 1 నీలగిరి వార్త**

మంత్రాలయం: శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ 14 వ వేదాంత సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో పలు పుణ్యకార్యాలు నిర్వహించారు. ఉదయం శ్రీ బ్రహ్మకరార్చిత శ్రీ మూల రామదేవర పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ షోడశబాహు నరసింహ దేవర పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం శ్రీ మఠంలో భక్తులు, శిష్యులు, మంత్రాలయం వాసులు ఘనంగా శ్రీ మఠం పీఠాధిపతులను ఘనంగా సన్మానించారు. భక్తికి గుర్తుగా, శ్రీ మఠం సిబ్బంది హెచ్ హెచ్ శ్రీ స్వామీ జీ కి కిరాణా సామానుతో తులాభార సేవను నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సునీత వైన్స్ లో 40 వేల రూపాయల మద్యం గుర్తుతెలియని దొంగలు చోరీ

## సునీత వైన్ షాప్ ను,పరిశీలించిన ఎస్టై బి ప్రవీణ్ కుమార్,

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 01**

మునగాల:మండల పరిధిలోని,నరాల శ్రీను వెంకటేశ్వర్లు,వృత్తి సునీత వైన్స్ బరాకతుగూడెం క్యాషియోరు గారి నుండి గురువారం అనగా తేదీ 30.4. 2026 రోజున ఉదయం సుమారు 10 గంటల సమయంలో షాప్ కి ఉన్న షట్టర్ తాళాలు తీసి షాప్ లోనికి వెళ్లి చూడగా షాపు పై కప్పు భాగంలో వేసిన రేకులను కట్టర్ తో కట్ చేసి షాపులోనికి ప్రవేశించి షాపులో ఉన్న మద్యం బాటిల్లను వాటి విలువ సుమారు 40 వేల రూపాయలు కలిగిన వాటిని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించినారు అనే ఫిర్యాదు రాగా మా పోలీసు బృందం అక్కడికి చేరుకొని నేర స్థలమును పరిశీలించి దానికి సంబంధించినటువంటి ఆధారాలను సేకరించి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయనైనది.





# మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి. సిపిఐనాయకులు సిహెచ్ సీతారామ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:, మే1,**

మునగాల:సమస్త కార్మికులు కర్షకులు మేడే స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజాఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారామ్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో భాగంగా స్థానిక చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్ నందు నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ1886సంవత్సరంలో అమెరికా దేశంలో చికాగోనగరంలో ఎనిమిది గంటల పనివిధానం కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వేలాదిమంది కార్మికులు జరిపిన సమ్మెలో ఆనాటి పెట్టుబడిదారీ వర్గాలు పాలకపక్షాలు కార్మిక వర్గంపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో తుపాకీ తూటాలకు నెత్తురు చిందించి ఎర్ర జెండాను ఎత్తగా, కార్మికులు చిందించిన రక్తం నుండి ఎర్రజెండా మేడే పుట్టిందని నాటినుండి నేటి వరకు మే1న ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక కర్షకులు శ్రామికులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, నాడు ఎందరో కార్మికులు ఉత్తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రక్త తర్పణంతో పోరాడి ఎనిమిది గంటల పని విధానం, వెట్టిచాకిరి విముక్తి వంటి హక్కులు సాధించుకున్నప్పటికీ ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నేటి కార్మిక వర్గంపై పని ఒత్తిడి భారం పెరిగిపోయి, పనికి తగ్గ వేతనం రాక , ఉద్యోగ భద్రత లేక,దేశంలోని కార్మిక కర్షకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాలక పక్షాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో ఐక్య పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా పార్టీ కార్యాలయము నందు సిపిఐ పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు ఆవిష్కరించారు, అనంతరం రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, ప్రైవేటు ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ అనుబంధ ఏఐటియుసి జండాలను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, కాసర్ల రాజేష్, ఉపేందర్ రెడ్డి, నాగులమహేష్, సాల రవి, శ్రీను, శివ, సైదులు, వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తిలో కొత్త కోర్టు ఏర్పాటు

## మంత్రికి న్యాయవాదుల అభినందనలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ ఒ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది ఈ నేపథ్యంలో శుక్రవారం హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా భీమదేవరపల్లి కి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది దుబ్బాక నాగరాజు మాట్లాడుతూ “ఎల్కతుర్తి ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల నేడు సాకారం కావడం ఎంతో ఆనందదాయకం ఈ కోర్టు ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గి న్యాయం వారి దగ్గరికి చేరుతుంది ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి అభినందనీయం ఆయన నాయకత్వంలో ప్రాంత అభివృద్ధి దిశగా మరిన్ని మంచి నిర్ణయాలు వస్తాయని మేము నమ్ముతున్నాం” అని తెలిపారు ఇతర న్యాయవాదులు కూడా మాట్లాడుతూ కోర్టు ఏర్పాటు వల్ల కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందిస్తూ ప్రజలకు న్యాయం త్వరగా అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు



# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 01**

మునగాల:మండల కేంద్రంలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలలకు మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను వివరించడం జరిగింది. అదేవిధంగా మహిళా చట్టలపై అవగాహనా అవసరం అని పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసినట్లయితే పోక్సో చట్టం ద్వారా కేసు నమోదు చేస్తారని గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన భాద్యత అందరిపై ఉందని తెలియచేసారు గ్రామ బాల్య వివాహ నిర్మూలనపై సర్పంచ్ గారిచే కమిటీ ఏర్పాటు చేయబడుతుందని కాబట్టి సర్పంచ్ బాల్య వివాహాలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. మహిళలు ఆర్థికంగా ఎదిగినపుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానించాలని అన్నారు. మరియు గర్భస్థ లింగ నిర్ధారణ చేసి ఆడపిల్లలను చంపడం నేరమని అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి అన్నారు అక్రమ దత్తతలు కూడా ప్రోత్సహించవద్దు అని దత్తత కావలసిన వారు ప్రభుత్వం ద్వారా కారా వెబ్సైటు లో కానీ బాల రక్షణ సమితి వారి ఆధ్వర్యంలో తీసుకోవాలని సూచించారు అదేవిదంగా మహిళలకు గృహహింస మరియు వేధింపులకు గురి ఐతే సఖి కేంద్రాన్ని వెళ్ళవచ్చు అని అక్కడ ఐదు సర్వీసులతో మహిళలకు సహాయం అందిస్తారని చెప్పారు. తదుపరి గ్రామ




సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఇలాంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని. ముఖ్యంగా మహిళలు . ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా. ఎదగాలని. ఏదైనా సమస్యలు ఇబ్బందులు. వివక్షకు గురైనప్పుడు. ధైర్యంగా. ఎదుర్కొవాలని. చట్ట ప్రకారం. న్యాయ స్థానముల ద్వారా. న్యాయం పొందవచ్చని .. అలాగే. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని .. అధికారులు తాత్సారం చేయకుండా . వారికి సత్వర న్యాయం చేసి. వారికి అండగా నిలవాలని. అలాగే మహిళలకు. పూర్తిస్థాయిలో రక్షణ కల్పించేలా. చర్యలు చేపట్టాలని. అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, భవ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ముతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తికి కోర్టు మంజూరు -- మంత్రికి ప్రజల

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలపడంతో స్థానికంగా ఆనందం వెల్లివిరిసింది ఈ కోర్టు ఏర్పాటుకు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేసిన కృషిని పలువురు నాయకులు అభినందించారు ఈ సందర్భంగా శు క్రవారం ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద మంత్రికి పాలాభిషేకం నిర్వహించారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఏఎంసీ చైర్మన్ సుకినే సంతాజీ మాట్లాడుతూ ఈ కోర్టు వల్ల వేలేరు భీమదేవరపల్లి ధర్మసాగర్ కమలాపూర్ ఎల్కతుర్తి మండలాల ప్రజలకు న్యాయసేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు ఇప్పటి వరకు న్యాయ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇకపై స్థానికంగానే సేవలు పొందగలగడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారుమంత్రి కృషి ఫలితంగా కోర్టు ఆమోదం పొందడంపై ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్ రెడ్డి మాజీ సర్పంచ్



యాదగిరి గౌడ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు సర్పంచులు బత్తిని రవీందర్ గౌడ్ గొలిపెల్లి సంపత్ ముప్పు శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి సుధాకర్ గౌడ్ పలువురు న్యాయవాదులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ ఓఆర్ఆర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ఆరుగురు సిరిసిల్ల వాసుల మృతి..

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి ఆరుగురు హైదరాబాద్ ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మరోకరు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నేత బొల్లి రాంమోహన్ సొదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులు ఈ ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిసింది. ఈ రోడ్డు ప్రమాదం విషయం సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారీ కి తెలియడంతో బొల్లి రాంమోహన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. విషయం తెలియడంతో బొల్లి రాంమోహన్ బోరున విలపించారు. కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరలివెల్లారు. రోడ్డు ప్రమాదంలో సిరిసిల్ల బీఆర్ఎస్ నేత రాంమోహన్ సొదరుని కుటుంబ సభ్యులు మృతి చెందిన విషయం తెలియగానే సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. శంషాబాద్ ఏసీపి నాగభూషణంను వివరాలు అడిగి తెలిసుకున్నారు. కేటీఆర్ పీఏ మహేందర్ రెడ్డి సంఘటన స్థలానికి వెల్లారు. సిరిసిల్ల వాసులు మృతి పట్ల కేటీఆర్ దిగ్భాంతిని వ్యక్తం చేశారు.






# తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో ఘనంగా మే డే సంబరాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో, మున్సిపల్ కార్యాలయం ముందు మరియు కొత్త బస్టాండ్ ఆర్టీసీ ముందు తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో ఘనంగా 41వ మే డే సంబరాలు నిర్వహించడం జరిగింది. కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ వెంకటేశ్వర్లు మరియు ఆర్ ఎం డాక్టర్లు మేడే జెండా ఆవిష్కరణలో పాల్గొనడం జరిగింది. జెండా ఆవిష్కరణ అనంతరం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కార్మికులు కామారెడ్డి జిల్లాలో అతిపెద్ద ఆసుపత్రి అయిన ఎక్కువ సమయం తీసుకుని పనిచేస్తున్నారని కార్మికులకు ప్రభుత్వము వేతనాలు పెంచాలని పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని సూచించారు. అనంతరం ఇతర డాక్టర్లు కూడా సామన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికుల శ్రమదోపిడి అరికట్టాలని కనీస వేతనాలు లేక ఇండ్ల కిరాయిలు కట్టలేని పరిస్థితులు ఉన్నారని ఆసుపత్రి కార్మికులందరికీ ప్రభుత్వం వెంటనే ఇండ్లు నిర్మించే ఇవ్వాలని వారన్నారు. అట్లాగే కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అనే విష వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మేడే సందర్భంగా వారికి వేతనాలు పెంచాలని ఆయన అన్నారు కార్మికుల శ్రమ దోపిడి ప్రశ్నించే వారిని తొలగించడం జరుగుతుందని మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు లేక శానిటేషన్ వాటర్ కార్మికులపై ఇతరులు ఆధిపత్యం కొనసాగిస్తున్నారని మేడే అమరవీరుల సాక్షిగా ఎనిమిది గంటల పని




చేయించాలని అదనపు పనిచేయడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని ఆయన కొందరు జల్సాల అలవాటు పడి కార్మికులను మర్చిపోతున్నారని కొన్ని సంఘాలు ఉన్నాయని వారన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో అనుబంధం ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆముదాల గంగాధర్ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ బీడీ రంగం పరిశ్రమ దిగజారిపోయిందని బీడీ కార్మికులను బీడీ పరిశ్రమ యజమాన్యాలు కార్మికులను విపరీతంగా దోపిడీ చేస్తున్నారని కార్మికుల కనీసంగా పిఎఫ్ సౌకర్యం కల్పించకుండా శ్రమదోపిడికి గురిచేస్తూ వర్ధిబిడి కంపెనీలు దేయంగా జిల్లాలో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మేడే సందర్భంగా వారు శ్రమ దోపిడీని ఆపాలని ఆయన అన్నారు. చికాకో కార్మికులు అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దుకై తిరుగుబాటు ప్రకటిద్దాం. ప్రపంచ కార్మికులారా ఏకంకండి కండి మేడే వర్థిల్లాలి. 4 లేబర్ కోడ్ లను రద్దుచేసి. 29 కార్మిక చట్టాలను పునర్ధించాలని. పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ చట్టాలపై ఉన్న సీలింగులు ఎత్తివేయాలని. పిఎఫ్ నిధులు నుండి ఆదాన్ని తీసుకున్న 36వేల కోట్ల డబ్బులను వడ్డీతో సహా వసూలు చేయాలని లేదా క్రిమినల్ కేసులు పెట్టాలని. కాంటాక్ట్ లేబర్ విధానాలను రద్దు చేసి పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని. గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని నిత్యవసరం ధరలను తగ్గించాలని ప్రభుత్వ సంస్థలను రక్షించాలని బ్యాంకుల విలీనాన్ని ఆపాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లకు నేలకు 26 వేల రూపాయలు జీతం చెల్లించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుఎల్. దశరథ్. మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు జిల్లా నాయకులు లక్ష్మణ్ రాజిరెడ్డి శ్రీనివాసు ప్రవీణ్ రాజు ఆర్ లక్ష్మణ్. సందీప్ పద్మ సునీత. లక్ష్మి బాలరాజు షబానా జి లక్ష్మి మరియు మున్సిపల్ కార్మికులు. బీడీ యూనియన్ నాయకులు గంగాధర్ లక్ష్మణ్ కళ్యాణ్ రాజు నరేష్ శివాజీ సత్యం రాజ్ రాజమణి లక్ష్మి అనిత సునీత రాజవ్వ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో వైభవంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.ఆర్.పి సొసైటీ నిర్వాహకులతో పాటు, స్థానిక బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గౌతమ బుద్ధునికి ఘనంగా నివాళులు అర్పించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌతమ బుద్ధుడు ప్రపంచ మానవాళికి అందించిన శాంతి, అహింస మరియు కారుణ్య సందేశాలను కొనియాడారు. భవిష్యత్తులో మనమంతా బుద్ధుని మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న పగిడిపల్లి శ్రీనివాస్, విజయ్ కుమార్, సుధాకర్, గణేష్,తదితరులు పాల్గొన్నారు




# కార్మికుల శ్రమను, వారి హక్కులను గుర్తుచేసుకుంటూ నినాదాలు చేశారు.

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని కుషాయిగూడ డిపోలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా వచ్చేసింది వెంకన్న గౌడ్ జండా ఆవిష్కరించి కార్మికుల దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మేడే ఒక తేదీ కాదు..కేవలం జ్ఞాపకం కూడా కాదు.కార్మిక శక్తి చరిత్రను కదిలించిన రోజు.కష్టజీవులు తమ ఆవేశాన్ని పోరాటంగా మార్చుకున్న రోజుహద్దులు లేని శ్రమ దోపిడీలో నలిగిన జీవితాలు.. చికాగో వీధుల్లో హక్కుల పతాకాలై కవాతు చేశాయి. హే మార్కెట్ సాక్షిగా ఎనిమిది గంటల పనిని నెత్తుటితో లిఖించాయి. "మేం బానిసలం కాదు" అంటూ పెట్టుబడి గుండెల్లో గునపాలు దించాయి. ఆ రణనినాదం ఆ ఒక్క రోజుకే పరిమితం కాలేదు. హే మార్కెట్ ఘటన అక్కడితో ముగియలేదు. అక్కడే మొదలయ్యింది. కాలాన్ని దాటి,ఖండాలను దాటి విశ్వమంతటికీ ప్రవహించింది. కార్మికోద్యమ ప్రస్థానంలో కాంతిరేఖగా వెలిగింది. ఆ వెలుగులో కార్మిక హక్కులు అంతర్జాతీయ చర్చల కేంద్రంగా మారాయి. ఎనిమిది గంటల పనివిధానం ప్రపంచ కార్మిక వర్గం సాధించిన ప్రాథమిక హక్కుగా స్థిరపడింది. వేతనాలకు చట్టబద్ధత వచ్చింది. ఇవి ఎవరో ఇచ్చిన వరాలు కావు. పోరాడి సాధించుకున్న విజయాలు.అయితే చరిత్ర ఎప్పుడూ ఒకే దిశలో నడవదు. ప్రపంచం మారుతోంది.అత్యంత వేగంగా, అసమానంగా, కొన్నిసార్లు నిర్దాక్షిణ్యంగా. ఈ యొక్క కార్యక్రమంలో ముత్యం వెంకన్నయుగేందర్ రెడ్డి డిపో సెక్రటరీ, రత్నం అధ్యక్షులు, రాజు,దాసు,లావణ్య, కృష్ణయ్య,యాదయ్య, రాజ్ కుమార్, వెంకటేష్ రఘుపల్ రెడ్డి,శ్రీనివాస్,.జ్యానేశ్వర్, చంద్రశేఖర్, ఖాసీం, ప్రదీప్ కుమార్, సిద్దులు, కేశవ్, బిక్షపతి, నాగేష్,బాలకృష్ణ, శ్రీనివాస్,బిచ్చమ్, సుగుణకర్ బాలనర్సన్న, జంగయ్య మెకానికులు డ్రైవర్లు కండక్టర్లు అధికంగా పాల్గొన్నారు



# హైమద్గూడా టు బిహెచ్కె కాలనీలో బాలికలకు ఉచిత టేక్వాండో ఆత్మరక్షణ శిక్షణ:

## ముఖ్య అతిథిగా పాల్గొన్న దమ్మాయిగూడ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఆహమ్మద్గూడా టు బిహెచ్కె డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో టు బిహెచ్కె తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో బాలికల కోసం స్వశక్తి ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ అధ్యక్షుడు సందీప్ అధ్యక్షత వహించారు.
ఈ కార్యక్రమానికి దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలికలకు ఆత్మరక్షణ ఎంతో అవసరమని, వారికి చిన్న వయసు నుంచే కరాటే వంటి విద్యలను నేర్పించడం ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాంపల్లి, బాచుపల్లి, కైసర్ నగర్, తుంకుంట మరియు ఇతర ప్రాంతాలనుండి విచ్చేసిన జేఏసీ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.



# సిపిఐ మరియు ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఎగిరిన ఎర్రజెండాలు







**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )**

**కుత్బుల్లాపూర్ :**

141 వ మే డే సందర్భంగా నేడు కుత్బుల్లాపూర్ మండలంలోని అన్ని ప్రాంతాలలో సిపిఐ మరియు ఏఐటియుసి ఆధ్వర్యంలో అరుణ పతాకని మే డే ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. లెనిన్ నగర్,శ్రీనివాస్ నగర్, మక్దుమ్నగర్,బీరప్ప నగర్, అంజయ్య నగర్, జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్, రాజీవ్ గృహకల్ప, రాంకీ, గుబురు గుట్ట, గిరీనగర్,గాంధీ నగర్,రంగారెడ్డి నగర్, ఐడిపిఎల్ ఆటో స్టాండ్,ఈఎస్ఐ హాస్పిటల్, షాపూర్ నగర్ హమాలీ అడ్డ, షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్, ప్రీమియర్ కంపెనీ, కేకులే,సత్య ఫ్యాబ్రికేషన్, తదితర ప్రాంతాలలో మేడే సందర్భంగా ఎర్రజెండాలను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని రోజురోజుకు పెరుగుతున్న ధరలు నిరుద్యోగం సమస్యల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం కమ్యూనిస్టు పార్టీ నేనని భావిస్తూ కమ్యూనిస్టు పార్టీ వైపు చూస్తున్నారని దానికి అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మరియు ఏఐటియుసి నాయకత్వం పనిచేయాలని అప్పుడు మనం కోరుకునే సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. మే డే సందర్భంగా చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సందర్భంలో మరోసారి కార్మికులంతా ఏకమై కార్మిక రాజ్యం కోసం పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావు నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి ఉత్తేజ నింపడం జరిగింది. లిఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసురత్నం, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షు లు ప్రవీణ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బాబు భాస్కర్ కృష్ణ, యువజన సమైక్య అధ్యక్షులు సంతోష్ రెడ్డి, నాయకులు సదానంద్, మాజీ కౌన్సిలర్ నర్సయ్య, వీరస్వామి, సంతోష్, సుధాకర్, సహదేవరెడ్డి, సామెల్, ముసలయ్య, కీర్తి,నరసింహ రెడ్డి,సుంగిరెడ్డి, శ్రీనివాస్,సామెల్,ముసలయ్య, నరసయ్య, మధు, రాజు, ఇమామ్, యాదగిరి, జావేద్,జహంగీర్, ఆదిల్, చందు, పూర్ణచందర్, యాదగిరి,ప్రకాష్, దుర్గాప్రసాద్, భీమేష్, బక్కరి, మల్లేష్, శ్రీనివాస్, మజ్జి గౌరీ,రమేష్,కృష్ణ కమలమ్మ చంద్రావతి జ్యోతి లతోపాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన త్రివేణి విద్యార్థులను పీఏసీ చైర్మెన్ అరికపూడి గాంధీ అభినందనలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మదీనాగూడ త్రివేణి విద్యాసంస్థలోని పదో తరగతి విద్యార్థులు మనస్విని 585, హర్షిత 585, పూజిత 584, ఆదిత్య సాయి 583, 17 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 550 పైగా మార్కులతో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులలు శుక్రవారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మెన్ అరికపూడి గాంధీ అభినందించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సత్కరిశీచి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు త్రివేణి స్కూల్ యాజమాన్యం డాక్టర్ వీరేంద్ర చౌదరి విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతారని, వారి కమిట్మెంట్ కి నిదర్శనం ఈ ఫలితాలని తెలిపారు. ముందు ముందు ఇదే తరహాలో విజయడంఖా మోగించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో సిఆర్ఓ సాయి నరసింహ రావు, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న , హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రావు, ఏసిఆర్ఓ నరేష్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# కుమ్మరిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామెన భీమ్ భరత్

## కాంగ్రెస్ ప్రభుత్వం తో నే పేదవారికి సొంతింటి కల నెరవేరుతుంది

## నవాబుపేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**



నవాబుపేట్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో పిట్టల అనురాధ అనంతయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పాల్గొని గృహప్రవేశం చేశారు. ఆయన మాట్లాడుతూ. తెలంగాణలో పేదల సొంతింటి కలను సహకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన ఇండ్లకు గృహప్రవేశాలు రాష్ట్రంలో జోరుగా సాగుతున్నాయని మొదటి విడతలో మంజూరైన ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే లబ్ధిదారుల చేతుల మీదుగా గృహప్రవేశాలు జరుగుతున్నాయని ఈ పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి నిర్మించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి గ్రామంలో కచ్చితంగా ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య తెలియజేశారు కుమ్మరిగూడ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తిగా చేసే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎకమామిడి శ్రీనివాసరెడ్డి, గోపాలకృష్ణ పేర్కొన్నారు ఈ పథకం ద్వారా సామాన్యుడికి పేదవారికి సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు 100% సబ్సిడీపై పక్కా ఇల్లు నిర్మించెనుకునేందుకు ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సహాయం నాలుగు విడుదల్లో లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నవాబుపేట వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, నవాబు పేట్ మండల ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పులిమామిడి సర్పంచ్ దాన నర్సింలు, గేటు వనంపల్లి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ నవాబుపేట యూత్ అధ్యక్షులు తలారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్,అంజన్న, డెక్క మానేయ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరో వార్డు మెంబరు డెక్క అనిత.యాదయ్య, గోపాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు లక్ష్యంగా - మోర శ్రీకాంత్ ముదిరాజ్

బలరాం నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత గృహ సర్వేతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం" పథకం కింద, బలరాం నగర్ డివిజన్‌లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమగ్ర గృహ సర్వే నిర్వహించడం జరిగింది. పార్టీలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఇల్లు లేని పేద కుటుంబానికి ఇల్లు కల్పించడమే ప్రధాన లక్ష్యం. సొంత స్థలం ఉండి ఇల్లు లేని అర్హులైన పేదలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఈ సర్వే చేపట్టడమైనది. ఎలాంటి వివక్ష లేకుండా, నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ సాయం అందేలా చూడటం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ముదిరాజ్ లక్ష్మీపతి నిజపురం శోభన్ బాబు ముదిరాజ్

## మంత్రాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో 140 వ ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం, మే 1 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు విశాలాక్షి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు హెచ్. జయరాజు మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 12 గంటలకు వ్యతిరేకంగా 8 గంటలు పని విధానం ఉండాలని ఎంతో త్యాగాలు చేసి ప్రాణాలర్పించి 8 గంటల పని దినాలు మే ఒకటో తేదీన సాధించుకోవడం జరిగిందనీ ఆస్ఫూర్తితోనే ప్రపంచ వ్యాప్తంగా మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక మే డే దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఎదిరించి కార్మిక చట్టాలను కార్మికులకు అనుకూలంగా చట్టాలను సాధించుకుంటే ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక చట్టాలను మూడు లేబర్ కోడ్లను తీసుకురావడం చాలా దుర్మార్గమైన విషయమని వారు అన్నారు. తక్షణమే కార్మిక వ్యతిరేక లేబర్ రోడ్లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, కార్మికులకు వ్యతిరేక చట్టాలు అమలు చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని మే డే సందర్భంగా వారు ప్రభుత్వాన్నిహెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.అనిల్ ప్రాణేష్, దావీదు, మోహన్, రఘు పంచాయతీ కార్మికులు ప్రకాశం, ప్రసంగి,అంగనవాడి కార్యకర్తలు ఎస్. ఇందిరా, ప్రమీల, లావణ్య, సునీత, తులసి, కవిత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ కూరగాయల మార్కెట్లో ఘనంగా మేడే వేడుకలు.





**మేడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

లక్ష్మీపురం సంపదకు మూలం శ్రమియని శ్రమను అందరు గౌరవించాలని తెలంగాణ రాష్ట్రం మంత్రి కొండా సురేఖ అన్నారు వరంగల్ కూరగాయల మార్కెట్ హ మాలి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 140వ మేడే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొండా సురేఖ జెండాను ఆవిష్కరించి కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బోగి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కార్మికులను ఉద్దేశించి గౌరవ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సంపదకు మూలమే శ్రమని శ్రమ లేనిది సంపద లేదని కావున సమాజాభివృద్ధిలో కార్మికుల శ్రమ ఎంతో కీలకమైందని కార్మికుల శ్రమను గుర్తించాలని, గౌరవించాలని కొనియాడారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ హామాలి కార్మికులకు విశ్రాంతిభవనము మరియు రెగ్యులర్గా డాక్టర్ చెక్ అప్ గ్రేన్ మార్కెట్ నుంచి రోజు డాక్టర్లు వచ్చే విధంగా అలాగే ఇప్పటివరకు ప్రతినెలా ఇచ్చే 25 వేల తో పాటు అదనంగా ఇంకో 25 వేలు కలిపి మొత్తం 50 వేల రూపాయలు ప్రతినెల మందులకు మంజూరు చేస్తామని అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్కు మార్కెట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అలాగే కార్మికులకు ఎలాంటి బీమా పథకాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు చనిపోయినప్పుడు వారి కుటుంబాలకు సపోర్టు లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఈ క్రమంలో పోస్ట్ ఆఫీస్ నుంచి అసంఘటిత కార్మికులకు 549 రూపాయలతో ప్రమాద బీమా సౌకర్యం ఉందని, ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని మార్కెట్ పరిధిలో పనిచేస్తున్న 1325 మంది అమాలి కార్మికులకు మొత్తం బీమా రూపాయలు కూడా మార్కెట్ భరిస్తుందని అందరి కార్మికులకు బీమా సౌకర్యాన్ని మార్కెట్ ఆఫీసు నుంచి చెల్లించి అందరికీ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. అలాగే కార్మికులకు విశ్రాంతి తీసుకునేందుకు భోజనాలు చేయడానికి 60 లక్షల రూపాయలతో మున్సిపాలిటీ నుంచి కమ్యూనిటీ హాల్ ను సాంక్షన్ చేయించామని టెండర్ ప్రాసెస్ లో ఉందని త్వరలో ఆ కమ్యూనిటీ హాల్లో కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు కార్మికులందరూ యూనిటీగా ఉంటూ మేడే స్ఫూర్తితో ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్మికులకు ఎల్లవేళలా ప్రభుత్వం అలాగే మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, మార్కెట్ సెక్రటరీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్,కార్పొరేటర్లు చింతాకుల అనిల్ సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మ రవి, ముసక మల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ సురేష్, వర్తక సంఘం అధ్యక్ష కార్యదర్శులు జారతి శ్రీనివాస్, మున్నాభాయ్ జారతి రమేష్, నాయకులు మీసాల ప్రకాష్ కొత్తపల్లి శ్రీనివాస్, అత్తరుశాల వేణుగోపాల్ సంపత్ క్రాంతి సుధాకర్ రమేష్, వివేక్ సంఘర్షోయిన చందర్, వీరన్న, గౌరవ అధ్యక్షులు మద్రి శ్రీనివాస్ అధ్యక్షులు సాంబయ్య ప్రధాన కార్యదర్శి చీకటి కుమారస్వామి, కోశాధికారి కొత్తపెల్లి రవీందర్ కార్యదర్శులు సారయ్య, చంద్రయ్య రాపోలు ఎంకన్న కుమార్, రాజయ్య, రవి మహేష్, రాజు లతో పాటు కార్మికులు పెద్ద ఎత్తున, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు పట్టం ఆర్యవైశ్య సంఘం సన్మానం

### ప్రతిభావంతులకు బహుమతులు

### పోటీతత్వానికి ప్రోత్సాహం

**బోనకల్, నీలగిరి వార్త మే 01:**

బోనకల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకుని కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడం, వారిని మరింత ఉత్సాహపరచడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎల్లప్పుడూ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోణతాలపల్లి పార్థ సాయి అన్వేష్, చవట వెంకటరమణ కౌశిక్, సుగ్గల కీర్తన శ్రీ అన్షితలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## మే డే సందర్భంగా సీఐటీయు జెండా ఆవిష్కరణ

**అమరవీరుల త్యాగ స్ఫూర్తితో - 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం**

**కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం**

**కామ్రేడ్ చంద్రశేఖర్ సిఐటియు జిల్లా అధ్యక్షులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సీఐటీయు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయు మేడే సందర్భంగా జరిగిన జెండావిష్కరణ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ...1886 లో చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రదర్శన చేస్తుంటే పోలీసులు చేసిన కాల్పుల్లో 7గురు కార్మికులు అమరులైన త్యాగ ఫలితంగా మే డే వచ్చింది.కానీ నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను 29 చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలముగా వారికీ లాభాలు కోసం 4 లేబర్ కోడ్స్ తెచ్చింది. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు , బెరసరలు చేసే హక్కు, కార్మికుల తొలగింపులు, ఉద్యోగం భద్రత ఇంకా అనేక కార్మికులు సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుంది. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలిసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెక్రెటరీ ముధం అరుణ్ జిల్లా నాయకులు రాజనర్సు, మంద శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, సత్యం మున్సిపల్ నాయకులు మహబూబ్ సంతోష్ దీవెన వాటర్ వర్క్స్ నాయకులు ఆయాజ్ ప్రభాకర్ నర్సింగరావు గంగాధర్ ఖలీల్ శ్రీధర్ అమాలి సంఘం నాయకులు రమేష్ నర్సింలు స్వామి లింగం రాజేష్ గంగారాం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీశ్వర్ సాయిబాబా ఈశ్వర్ ఎల్ఐసి నాయకులు నర్సింగరావు నర్సింలు నయీమ్ మెడికల్ రిప్రజెంటిటీ నాయకులు రవీంద్ర చారి మహేందర్ రెడ్డి సంతోష్ మరియు ఇతర నాయకులు కార్మికులు పాల్గొనడం జరిగింది.



## ఎల్కతుర్తికి కోర్టు మంజూరు

**ప్రజల పోరాటానికి న్యాయం**

**స్థానిక మండల ప్రముఖ న్యాయవాది బోనగిరి కుమారస్వామి**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలానికి జూనియర్ సివిల్ జడ్జ్ (మున్సిఫ్) కోర్టు మంజూరు కావడం పట్ల స్థానిక న్యాయవాది బోనగిరి కుమారస్వామి ఘాటుగా స్పందిస్తూ "ఇది కేవలం కోర్టు మంజూరు కాదు ఎల్కతుర్తి ప్రజల ఎన్నో ఏళ్ల పోరాటానికి లభించిన న్యాయం" అని పేర్కొన్నారు ఇప్పటి వరకు చిన్న చిన్న సివిల్ కేసులకే హన్మకొండ వరంగల్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చి ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ "సాధారణ ప్రజలకు న్యాయం అంటే దూర ప్రయాణం ఖర్చు కాలయాపన అన్నీ కలిసొచ్చేవి ఇక ఆ పరిస్థితులకు చెక్ పడింది" అని బోనగిరి కుమారస్వామి స్పష్టం చేశారు మండలానికి కోర్టు రావడం అంటే న్యాయం ప్రజల గడప దాటింది ఇది చారిత్రాత్మక నిర్ణయం ఇకపై కేసుల పరిష్కారం వేగవంతం అవుతుంది పేదవారికి న్యాయం అందుబాటులోకి వస్తుంది అంటూ ఆయన గట్టిగా అన్నారు ఈ సందర్భంగా కోర్టు మంజూరుకు సహకరించిన రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు న్యాయవ్యవస్థకు బోనగిరి కుమారస్వామి ధన్యవాదాలు తెలిపారు ప్రజల అవసరాన్ని గుర్తించి ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం ఇంకా ఆలస్యం చేయకుండా కోర్టును వెంటనే ప్రారంభించాలి అని ఆయన డిమాండ్ చేశారు మొత్తం మీద ఎల్కతుర్తి మండలానికి కోర్టు మంజూరు కావడం ప్రజలకు న్యాయం చేరువ చేసిన కీలక మలుపుగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఇక ఈ కోర్టు త్వరగా కార్యరూపం దాల్చి ప్రజలకు సేవలు అందించాలని అందరూ ఆశిస్తున్నారు



## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మే 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




## చైర్మన్ తో పాటు బిజెపి కౌన్సిలర్ లు శ్మశాన వాటిక సందర్శన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

చైర్మన్ తో పాటు బిజెపి కౌన్సిలర్ లు శ్మశాన వాటిక ను సందర్శించడం జరిగింది. శ్మశాన వాటిక అభివృద్ధి కోసం చేయాల్సిన పనుల విషయంలో డి పి ఆర్ తయారీకి ప్రతిపాదనల కోసం పట్టణంలోని రెండు స్మశానాల లో సందర్శనను బీజేపీ కౌన్సిలర్ లు వాకౌట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు 16 మంది మాట్లాడుతూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం గత రెండు రోజుల క్రితం స్వచ్ఛంద సంస్థ ద్వారా అభివృద్ధి చేయటానికి సుభాష్ రెడ్డి ముందుకు వచ్చిన నేపథ్యంలో ఇన్ని రోజులు లేనిది నేడు కొత్తగా స్మశాన వాటికలకు కోటి 30 లక్షల రూపాయలకు డి పి ఆర్ తయారు చేయటానికి శుక్రవారం ఛైర్మెన్ సమక్షంలో కౌన్సిలర్ లు సందర్శన పెట్టడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుంది. స్వచ్ఛంద సంస్థ ద్వారా అభివృద్ధి చేస్తాం అంటుంటే ప్రభుత్వం తరుపున ఖర్చు చేయటం ఎందుకు అని, ఆ డబ్బులు పట్టణంలో వార్డుల అభివృద్ధికి కేటాయిస్తే బాగుంటుందని అన్నారు. స్మశాన అభివృద్ధికి బీజేపీ అడ్డంకి కాదు అని కానీ స్వచ్ఛంద సంస్థ ద్వారా అభివృద్ధి చేస్తాం అనగా డి పి ఆర్ తయారు చేయడం ఎందుకు అని ప్రశ్నించారు.



# ఘనంగా మేడి వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, ఆయా ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాల ను ఎగురవేశారు. మండల కేంద్రంలో పలు యూనియన్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బోదులబండ లో చింతలపాటి ఖాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పైనంపల్లి, రాజేశ్వరపురం, బోదులబండ, అనాసాగారం. చెరువుమాధారం తదితర గ్రామాలలో కార్యక్రమం ను నిర్వహించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు జెర్రిపోతుల సత్యనారాయణ. కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.....



# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే

## కార్మిక దినోత్సవం లో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్మికులు

**మండల సిపిఐ శ్రేణులు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం**

కార్మిక దినోత్సవం సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో హెడ్ క్వార్టర్ లోని, కీర్తిశేషులు కామ్రేడ్ మే దరమెట్ల రామయ్య స్మారక స్తూపం వద్ద, మండల సిపిఐ శ్రేణుల ఆధ్వర్యంలో, ఘనంగా మేడే ప్రపంచ కార్మిక దినోత్సవ జెండా ఆవిష్కరణలో, మిత్రపక్షమైనటువంటి కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు మరియు మండల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్మిక కార్యక్రమాన్ని, అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగింది, మరియు ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అన్న నినాదాన్ని స్మరించుకుంటూ, కార్మికుల సమస్యలపై పోరాటానికి నాంది పలికి కార్మిక సంఘం ఏర్పాటు చేసి, ఈ యొక్క సంఘానికి గుర్తింపు తెచ్చిన భారత కమ్యూనిస్టు పార్టీకి అభినందనలు తెలియజేస్తూ, పలువురు కార్మికులు మరియు రాజకీయ నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు, ఈ యొక్క కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ నాయకులు బాణావతి బీముడు, చల్లా పుల్లయ్య. రుంజ శ్రీను. మరియు అన్నపురెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, మండల సిపిఐ నాయకులు, ఓకే నారాయణ, మోరంపూడి నాగేశ్వరరావు, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...



# అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని ఆచర్లగూడెం గ్రామం శ్రీ సీతారాముల విగ్రహా,ద్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం శుక్రవారం అంగమంగ వైభవంగా జరిగింది ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమణ డబు ద్రోజులుగా వేద పండితులు నడుమ ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమును తిలకించేందుకు వేలాది మంది భర్తలు తరలివర్చాడు. గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఊరంతా వంటికి నెలకొంది. భక్తుల ఇలా, పాటలతో మహోత్సవం ఘనంగా నిర్వహించారు..రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, పున్నాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూర నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రేగూరి వాసవి, సర్పంచ్ కౌలికపొంగు ఉప్పలమ్మ. మాజీ సర్పంచ్ నిర్మలారెడ్డి, మాగం సైదులు, అమరబోయిన బిక్షం, బస్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నంది అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి ఎంపిక

**సంచలనాత్మక కథనాలకు కేరాఫ్..**

**నాడు డాక్టరేట్.. నేడు నంది అవార్డు**

**వెల్లువెత్తుతున్న అభినందనలు..**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మే 1 :**

జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ ఆనందో బ్రహ్మ స్వర్ణనంది పురస్కారం అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల మే 3వ తేదీన ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో జరిగే ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది పురస్కారం కార్యక్రమంలో మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. నంది అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని



# మొక్కజొన్న కొనుగోలును వేగవంతం చేయాలి



**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే 1:**

మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2--3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

**పనిగంటలకు అతీతంగా ప్రజాసేవలో నిత్యం అంకితభావం**

**మే డే సందర్భంగా (కలం కార్మికులు) జర్నలిస్టులకు శుభాకాంక్షలు**

**టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్**




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మే 1:**

సమాజానికి కళ్లూ చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్‌- బీ – 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా, ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా, సంఘటన స్థలంలో ఉన్నా.. ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే, ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం, అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం, ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం, పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని, ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం, వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు.

**మధుసూధన్ కు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని, వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని, మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ, అర్షద్, జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, టిబివిజిప అధ్యక్షులు ఫయాజ్, సెక్రటరీ గణేష్, కొమిరె నాగేశ్వరరావు, కె. కిరణ్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, షకీల్, గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పదవ తరగతి ఫలితాల్లో కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభంజనం.

## మండల టాపర్‌గా సి.హెచ్ భరత్ కుమార్ (555/600)

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

500 పైచిలుకు మార్కులతో ఆరుగురు విద్యార్థుల ఘనత?పాఠశాల ఉత్తీర్ణత శాతం 86.2% ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల పేరును మండల స్థాయిలో మారుమోగించారు. ఈ ఫలితాల్లో సి.హెచ్ భరత్ కుమార్ 555/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు.
ప్రతిభ చాటిన విద్యార్థులుమొత్తం ఆరుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. వారి వివరాలుసి.హెచ్ భరత్ కుమార్: 555/600 (మండల టాపర్)చిట్టిమల్ల చందన శ్రీ: 530/600పి. నాగచైతన్య: 525/600రామగిరి అక్షయ: 524/600మండల కీర్తన: 520/600సాత్విక అంజు: 503/600?పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. మాధవి గారు మాట్లాడుతూ.. ఈ ఏడాది మొత్తం 124 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 107 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పాఠశాల మొత్తం 86.2% ఉత్తీర్ణత శాతం నమోదు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.?కార్పొరేటర్ అభినందనలుఈ సందర్భంగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి పాఠశాలను సందర్శించి విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడం సంతోషకరం. పాఠశాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు.స్కూల్ ఆఫ్ చైర్మన్ ప్రశంసలు.పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ




మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో 86.2% ఉత్తీర్ణత రావడం ఉపాధ్యాయుల కఠోర శ్రమకు నిదర్శనమని కొనియాడారు. విద్యార్థులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల విజయాన్ని వేడుకగా జరుపుకున్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో బుద్ధ పూర్ణిమ జయంతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2588వ బుద్ధ పూర్ణిమ జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుద్ధుని విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు మానవ సమాజానికి శాంతి, సహనం, అహింస వంటి విలువలను అందించాయని పేర్కొన్నారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడానికి బుద్ధుని ఆలోచనలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని వివరించారు. విద్యార్థులు బుద్ధుని సూత్రాలను ఆచరణలో పెట్టడం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ శేషు, డాక్టర్ కనకయ్య, డాక్టర్ సత్యం, డాక్టర్ పుల్లా రమేష్ మాట్లాడి బుద్ధుని బోధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది లైబ్రేరియన్ నరసయ్య , రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

## 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగర పాలక సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు మే డే సందర్భంగా ఒకటో తారీఖున కరీమాబాదులోని ఎస్కే గౌడ్ కళాభవనంలో ఉన్న శానిటరీ వార్డ్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు సింగారపు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా మరుపల్ల రవి హాజరై మేడే ఎర్రని జెండాను ఎగరవేశారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఎండ చలి వర్షాకాలంలో తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిరంతరం తమ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య మలేరియా హార్టికల్చర్ ఎలక్ట్రికల్ సిబ్బంది ఇతర విభాగాలకు చెందిన కార్మికులకు సరియైన వేతనాలు లేక దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు కార్మికుల హక్కులను కాలరాస్తున్న కొందరు యాజమాన్యాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఇట్టి మేడే కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సింగారపు కృష్ణ జవాన్లు ఆదామ్ రమేష్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



# సిపిఐ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా మే డే ఉత్సవాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్టేషన్ ఘనపూర్ మున్సిపాల్టీ పరిధిలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా మున్సిపాల్టీ పరిధిలోని ఘనపూర్ చాగల్లు శివునిపల్లి గ్రామాలలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎండీ యునుస్, మండల కార్యదర్శి సముద్రాల రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక, శ్రామికుల హక్కుల దినం కార్మికుల నెత్తుటి రక్తంతో సాధించినటువంటి రోజు మేడే. రోజు 16 గంటలు పనిచేస్తున్నటువంటి నాటి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి ఎనిమిది గంటల పని కల్పించినటువంటి గొప్ప రోజు మేడే ఈ పవిత్రమైన మే డే సందర్భంగా శ్రామిక కార్మిక కర్షక వర్గాలు మరింతగా పోరాడి మరిన్నిహక్కుల సాధించాలి.. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు ఎనిమిది గంటల పని కోసం జరిగిన హే మార్కెట్ ఘటన పోలీస్ కాల్పులకు దారితీసింది దీని పునాదిగా శ్రమ దోపిడీ వ్యతిరేకంగా కార్మికులు చేసిన త్యాగానికి ఇది ప్రతీక నాడు పరిశ్రమలలో కార్మికుల రోజుకు 16 నుంచి 18 గంటలు పని చేసేవారు దీని వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని కోసం 8 గంటల విశ్రాంతి కోసం జరిగిన పోరాటమే ఈ మేడే. మేడే రోజున చికాగో నగరంలో నాటి పోలీస్ కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన కార్మిక అమరవీరుల త్యాగం వల్లనే ఈ రోజు ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అనేది సాధించడం జరిగింది. 1889 పారిస్ లో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశంలో 1886 చికాగో సమ్మెను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా మేడే రోజు అమరులైనటువంటి కార్మికుల అమరత్వానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులందరికీ ఏటా మే 1న కార్మిక దినోత్సవం జరుపుకోవాలని 1889లో ప్యారిస్ లోని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రామిక కార్మిక వర్గం వైభవంగా ఘనంగా జెండాలు ఎగిరేసి జరుపుకుంటారు భారత దేశంలో మొట్టమొదటిసారిగా 1923వ సంవత్సరంలో మేడే ఉత్సవాలు జరిగాయి ఇది కార్మిక ఐక్యతకు వారి హక్కులను



శ్రమను గౌరవించే రోజు గా ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఎర్రజెండాలు ప్రదర్శనలు చేసి ఎర్రజెండాలో తోరణాలు కట్టి ఎర్రజెండా కార్మికుల పక్షాన శ్రామికుల పక్షాన ఉన్నందుకు గర్వంగా ప్రపంచవ్యాప్తంగా ఈరోజు ఒక పండుగ జరుపుకుంటారు ఈరోజు కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి మెరుగైన పని పరిస్థితి కల్పించే ఒక గొప్ప అవకాశాన్ని ఇచ్చినటువంటి సంఘటన నాడు చికాగోలో జరిగినటువంటి కార్మికులు గుర్తుగా ఈ మేడేని ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జీడీ ఆశీర్వాదం,ఎండీ రహ్మతుల్లాహ్, తోట రమేష్ బూర్ల యాదగిరి, మహంకాళి నాగరాజు, పొన్న సాయిలు, హమాలీ యూనియన్ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# చింతల్ బస్తీ హిందూ ధర్మ సమ్మేళనం.

## చింతల్ బస్తీలో జరుగబోయే హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

చింతల్ బస్తీలోని శ్రీ భక్త హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలో రేపు అనగా 2 మే, సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నటు వంటి హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ, మహాదేవ్ ధర్మపీఠం, గుడిమెట్. అలాగే వక్తలు శ్రీ పాశం రాజిరెడ్డి మహానగర్ ప్రచార ప్రాముఖ్, పోకల జ్యోతిర్మయి వరంగల్ విభాగ్ కార్యావాహిక విచ్చేయుచున్నారు.కావున ఈ యొక్క హిందూ సమ్మేళన కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని ప్రతీ హిందూ సోదర, సోదరీమణులు విచ్చేయవలసిందిగా కోరుకుంటున్నాము. వక్తలు మన హిందూ సమాజ సంస్కృతి, సంప్రదాయాలు భారత దేశ విశిష్టతను, అలాగే దేశ భక్తుల గురించి తెలియజేయనున్నారు. హిందూ ధర్మ సమ్మేళనంలో సాంస్కృతిక సాంప్రదాయ కళ కార్యక్రమాలు నిర్వహించడం, కార్యక్రమ అనంతరం మహిళలకు పూజ చేసినటువంటి గాజులు, కుంకుమ అందజేయడం, అలాగే మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారని చింతల్ బస్తీ హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమ అధ్యక్షులు బొల్లోజు ప్రభాకర్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ వరంగల్ జిల్లా ఐటీ ఇంఛార్జి ఆడెపు వెంకటేష్ గారు, డివిజన్ దీ=ా అధ్యక్షులు వేల్పుగొండ యాకన్న, మానుపాటి ఎల్లయ్య, డింగరి వెంకటాచార్యులు, వెంపటి రాజేష్, అంబటి అనిల్, గుండేటి రాజు, అంబటి అంబికా, ఆకుల ధనలక్ష్మి,పి రజిని, అంబటి శ్రీలత, మంద శ్రీలత గారు పాల్గొనడం జరిగింది.



# ప్రపంచ శాంతి, అంతరాలు లేని సమాజం కోసం పోరాడాలి.

## శ్రామికుల హక్కులు హరించే పాలక పార్టీలకు మేడే జరిపే నైతికత లేదు.

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

దోపిడి రహిత సమాజం కోసం ప్రపంచ శాంతి కోసం పెట్టుబడిదారీ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా పోరాటాలను ఉధృతం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శ్రామికుల హక్కులను హరించే పాలక పార్టీలు మేడే జరపడం సిగ్గుచేటు అన్నారు.శుక్రవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ని పురస్కరించుకొని ఎంసిపిఐ(యు) జిల్లా ఆఫీస్ ఓంకార్ భవన్ లో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా నగర కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటంతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి సంపదను దోచిపెడుతున్నారని ఈ క్రమంలో ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ దోపిడిని విస్తృతం చేస్తున్నారని అలాగే సమాజానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే విధంగా ఉత్పత్తి ఖర్చులు పెంచి



కనీసం గిట్టుబాటు ధర లేకుండా మార్కెట్ దోపిడిని పెంచి పోషిస్తున్నారని కూలీలకు ఉపాధి లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని మరోవైపు యుద్దాల పేరుతో అశాంతిని నిత్యవసరాలైన గ్యాస్ డీజిల్ పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో పాలకుల విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతుల పంటల మద్దతు ధర రుణ విముక్తి చట్టాలకై పోరాడుతూ పాత కార్మిక చట్టాలను ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాలపై పోరాటాలతో ఒత్తిడి తేవలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సింగతి సాంబయ్య గోనె కుమారస్వామి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబా బాబురావు ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు మహమ్మద్ మహబూబ్ బాషా పరిమళ గోవర్ధన్ రాజు జిల్లా నగర నాయకులు ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య సింగారపు దాసు రాయినేని ఐలయ్య సమ్మయ్య కొమురయ్య పూలమ్మ ఆశా బేగం యాకయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం.

**కోటగిరి, మే 1, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో 141 వ మేడే ను ఘనంగా నిర్వహించడం జరిగింది కోటగిరి బస్టాండ్ అవర్ణలో సిపిఐ పార్టీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి గారు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధు గారు పాల్గొనడం జరిగింది కోటగిరి గ్రామ సర్పంచ్ కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది కార్మికులు స్వీట్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు పాల్గొనడం జరిగింది ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలతో మూత మోగిపోయింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలపడం జరిగింది 11 సంవత్సరాలు బిజెపి పాలనలో వ్యాపారులు కార్పొరేటర్లు పెట్టుబడిదారులు ప్రభుత్వం ఏర్పడింది బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తుందని కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి వర్కర్స్ యూనియన్ ఎలక్ట్రికల్ ప్లంబర్ హమాలి ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు మరియు ఏఐటీయూసీ సిపిఐ నాయకులు నల్ల గంగాధర్, ప్రసాద్, రాజు, సాకలి రాజు, నీలి శంకర్, శేఖర్, వార్డ్ నెంబర్ గూడుమియా, అన్వర్, దత్తు, గుడాల రాములు, శివరాజ్, కప్ప అనుమల్లు ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో భాగంగా గ్రామాల్లో ఉన్న సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు అందరూ బాన్సువాడకు హాజరు కావాలి.

**కోటగిరి, మే 1, నీలగిరి వార్త ప్రతినిధి.**

బాన్స్వాడ నియోజకవర్గంలోని ప్రజా పాలనలో భాగంగా సర్పంచ్ ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు అందరూ బాన్సువాడ లో నిర్వహిస్తున్న సమావేశానికి హాజరుకావాలని బాన్స్వాడ స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి శనివారం ఉదయం 8:30 గంటలకు బాన్స్వాడలో ప్రగతి ప్రణాళిక భాగంలో నియోజవర్గం నియోజవర్గంలో ఎస్ బి ఎం ఫంక్షన్ హాల్ లో గౌరవ ఎమ్మెల్యే సార్ ఆధ్వర్యంలో మీటింగ్ జరుగుతుంది ఇందులో వాట్స్ సభ్యులు సభ్యురాలు రైతులు ప్రజాపతి నిధులు ఐకేపీ సంఘాలు అంగన్వాళ్లు ఎస్ హెచ్ గ్రూపులు ఇట్టి ప్రోగ్రాం విజయవంతం చేయాలని కోరుతున్నాం ఎస్ బి ఎం ఫంక్షన్ హాల్ బాన్సువాడ సమావేశం ఉదయం తొందరగా నిర్వహిస్తున్నారు కలెక్టర్ ఆదేశాల మేరకు సకాలంలో అందరూ హాజరు కావాలని గ్రామ పంచాయతీ సెక్రెటరీ కోరారు.

# గో సంతతిని కాపాడుకుందాం ఎమ్మెల్సీ కోదండరామ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

దేశవ్యాప్తంగా గోవులతో పాటు వ్యవసాయ రంగాన్ని పరి రక్షించుకుందామని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికైన నేపథ్యంలో.. కాచిగూడకు చెందిన తెలంగాణ లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ప్రాణిమిత్ర రమేశ్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి రితీష్ జాగిర్దార్, తరుణ్ మేహతా, శ్రీకాంత్ తదితరులు సన్మానించి గోసంరక్షణ ఉద్యమానికి మద్దతివ్వాలని కోరారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. పశు సంపద, వ్యవసాయ రంగానికి అవినాభావ సంబంధం ఉందని తెలిపారు.



# హిందూ సమ్మేళనం






**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం (ఆదర్శ్ నగర్ బస్తి )హనుమాన్ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించినహిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. హిందూ సమ్మేళనం కార్య నిర్వహణ సమితి అధ్యక్షులు మెతుకు కనుకయ్య ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్ ,మహిళవక్త భోయిని జయప్రద మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి హిందువులంతా కృషి చేయాలన్నారు. హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. భారతీయ సంస్కృతి లో మహిళ శక్తి కి ఎంతో ప్రాధాన్యత ఉందని , మహిళ గొప్పతనం గురించి మాటల్లో వర్ణించలేమన్నారు. ప్రధాన వక్త ఆదరణీయ కొంపల రాజన్న హిందూ సమాజంపై జరుగుతున్న దాడిని, వాటిని ఎలా ఎదుర్కొవాలనే విషయాలపై , హిందూ ఐక్యత గురించి వివరించారు. ప్రధాన అర్చకులు విశ్వపతి శర్మ దేవాలయం గొప్పతనం గురించి హిందూ సంస్కృతి గురించి వివరించారు, అధ్యక్షుడు మెతుకు కనుకయ్య మాట్లాడుతూ హిందూ సమాజ సంఘటిత శక్తి కోసమే మనం హిందూ సమ్మేళనాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. హిందువులు గుడికి వెళ్ళే ఆవశ్యకత ను తెలియజేస్తూ మాట్లాడారు. కార్యక్రమ అనంతరం మహిళలకు గాజులు, పసుపు కుంకుమ ను ఈ సందర్భంగా సమితి అందజేసింది.

# ఘనంగా మే డే ఉత్సవాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ,ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఆదేశాల మేరకు మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, షుగర్కేన్ చైర్మన్ ఇర్షాద్ ఉద్దీన్, జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ సహాయక కార్మిక కమిషనర్ డా. మున్నం శశికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, తాడ్వాయి విద్యార్థులు, జిల్లా కళాబృందం సభ్యులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపికైన కార్మిక దినోత్సవ అవార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఉత్తమ పరిశ్రమగా బేసిస్ లాబొరేటరీస్ ఎంపిక కాగా, ఉత్తమ ఉద్యోగులుగా సయీద్ కమ్రుద్దీన్ (కార్మిక శాఖ), శ్రీమతి కృప (ఉపాధి శాఖ), రమేష్ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, తాడ్వాయి)లకు పురస్కారాలు ప్రదానం చేశారు. అలాగే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ తాడ్వాయి ప్రిన్సిపాల్ను ప్రత్యేకంగా సత్కరించారు. అదేవిధంగా వివిధ కార్మిక సంఘాల నాయకులను కూడా ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగం పురోగతికి కార్మికుల కృషే పునాది అని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికులు తమ హక్కులతో పాటు విధులను కూడా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

# జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' కార్యక్రమం నిర్వహణ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ--పోషణ అభియాన్, ఆరోగ్య శాఖ---=దీూఖ సంయుక్తంగా ప్రజాపాలన--ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 0-5 సంవత్సరాల లోపు చిన్నారుల్లో పెరుగుదల లోపాలు, అంగవైకల్యాలు, మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు, రిఫరల్, సూచనలు అందించడం ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాలోని 13 =దీూఖ బృందాలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అంగన్వాడీ టీచర్లు 42 ప్రశ్నల ఆధారంగా గుర్తించిన చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించాయి. అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టడడం జరుగుతున్నడని కార్యక్రమం మొదటి రోజున జిల్లా ఆసుపత్రిలో 31 మంది రిఫర్ అయిన చిన్నారులకు అవసరమైన చికిత్స, మందులు అందజేశారు. చిన్నారుల పెరుగుదల లోపాలకు గల కోణాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవీందర్,ఆర్డీవో గిరి, =దీూఖ వైద్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్ రావ్, రోహిత్, సిడిపిఓ లు, సూపర్వైజర్లు, డిసిపిఓ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు, ఆసుపత్రి సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా 141 వ ప్రపంచ కార్మిక దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




మే డే సందర్భంగా కోర్టు రోడ్ లోని మున్సిపల్ నీటి సరఫరా విభాగం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా జరిగాయి ఉద్దేశించి జిల్లా మున్సిపల్ ఏఐటియుసి అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ చికాగో నగరంలో పని గంటల విషయం లో జరిగిన కాల్పుల్లో ఎంతోమంది అమరులైనారు... వారి జ్ఞాపకార్థమే ప్రపంచ కార్మిక లోకం మే డే జరుపుకోవడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వము 29 లేబర్ చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చడం కార్మిక లోకానికి తీరని అన్యాయం కార్పొరేట్ రంగానికి ఊతమిస్తూ బడుగు బలహీన పేద కార్మికుల పట్ల కేంద్రం అనుసరిస్తున్నటువంటి ధోరణి గర్హ నియం బేషరతుగా కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను లను వెంటనే ఉపసంహరించుకోవాలి. దేశంలో ఉన్న కోట్లాధి కార్మికుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు కార్మికులను పేదరికం వైపు తీసుకొస్తున్నట్టుంది. అలాగే తెలంగాణ ప్రభుత్వము మున్సిపల్ కార్మికులతో పాటు అన్ని రంగాల కార్మికులను మోసం చేస్తోంది సుమారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఐదు లక్షల మంది కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తామని ఏజెన్సీలు రద్దు చేస్తామని బీరాలు పలికిన ముఖ్యమంత్రి దాని తగ్గట్టుగా చేయకపోవడం సిగ్గుచేటు ఏప్రిల్ నెల తో పాటు మే నెల కూడా వెళ్ళిపోయింది కార్పొరేషన్ లేదు ఆ వైపు ప్రయత్నం లేదు . రాబోయే రోజుల్లో మున్సిపల్ రంగా కార్మికులతో పాటు మరి అన్ని రంగాల కార్మికుల అందరము కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుని పర్మినెంట్ మరియు హక్కులకై పోరాటానికి సిద్ధమవుతున్నామని తెలియజేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, వదుల రాజిరెడ్డి జి రాజు ఆర్ లక్ష్మణ్ చెప్పాల రాజు ఎల్ సుదర్శన్ బాపిరాజు భూపాల్ రెడ్డి ప్రవీణ్ పద్మ నీరెడీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.